VISION BHARATH REPORTER
విభారె తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
MOBILE: 9494498787,9440232308.

విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి ఆదివారం 07-07-2024 సంపుటి : 06 సంచిక : 291 పేజీలు : 8 వెల : రూ 3-00

# ముగిసిన సీఎంల భేటీ..

## ప్రజా భవన్‌లో సిఎం బాబుకు ఘనస్వాగతం
## పది అంశాలపై ఇద్దరు సిఎంలు చర్చోపచర్చలు



హైదరాబాద్ జూలై 06 ( విభారె న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబులు ప్రజా భవన్‌లో భేటిలో భాగంగా రెండు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలు వేయాలని నిర్ణయించారు.భద్రాచంలోని ఏపీలో కలిపిన 7 మండలాల్లో ఐదు గ్రామాలను తెలంగాణ అడిగింది. అయితే ఈ విషయంలో కేంద్రానికి లేఖ రాసిన తర్వాతనే తదుపరి విషయాలు చర్చించనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ నుంచి విద్యుత్ బకాయిని ఏపీ కోరగా.. తెలంగాణ దానికి తిరస్కరించింది. ఏపీనే తమకి బకాయిలి చెల్లించాలి అని బదులిచ్చింది.హైదరాబాద్‌లోని కొన్ని భవనాలను ఏపీకి కేటాయించాలని చంద్రబాబు కోరగా.. తెలంగాణలో ఉన్న స్థిరాస్తులన్నీ తమకే చెందుతాయని చెప్పింది ముందు మరొకటి కీలక అంశాలను ఉంచినట్లు తెలుస్తోంది. నుంచి కొనసాగుతున్న ఈ సమావేశంలో ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశం, విద్యుత్ బకాయిల అంశంపై చర్చిస్తున్న సీఎంలు.గత 10 ఏళ్లుగా రెండు రాష్ట్రాల మధ్య పరిష్కారం కాకుండా ఉన్ విభజన చట్టంలోని అంశాలను ఈ భేటిలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్ వేదికగా ఇవాళ సాయంత్రం 6 గంటలకు రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు ముఖాముఖీ మొదలైంది. కీలకమైన అంశాలు ఇవే.. విభజన చట్టంలోని 9, 10వ షెడ్యూల్‌లోని ఆస్తుల విభజనతో పాటు విభజన చట్టంలో ప్రస్తావన లేని సంస్థల పంపకాలపై కీలక చర్చ జరగనుంది. వీటితో పాటుగా ఏపీఎస్ఎఫ్సీ, విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల మార్పిడి, వృత్తిపన్ను పంపకం, హైదరాబాద్‌లోని భవనాలు తిరిగి అప్పగింత, ఉమ్మడి సంస్థల వ్యయాల తిరిగి చెల్లింపునకు సంబంధించిన టాపిక్స్‌పై డిస్కషన్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అధికారులు సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు. ఏపీ నుంచి సీఎం చంద్రబాబుతో పాటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు కందుల దుర్గేశ్, సత్య ప్రసాద్, బీసీ జనార్ధన్, అధికారులు సీఎస్ నీరబ్ కుమార్, ఐఏఎస్ కార్తికేయ మిశ్రా, ఐఏఎస్ రవిచంద్రలు పాల్గొన్నారు

# 22నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు
## 23న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నిర్మలా సీతారామన్
## వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ,జూలై6 : సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి, నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్డీయే కూటమి కొలువుదీరిన వేళ..ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం జులై 23న బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న నిర్మలమ్మ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను తీసుకొస్తున్నారు. మోదీ 3.0లో ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ ఇదే. దీంతో వరసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ వరసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు.




2019లోరెండోసారిమోదీఅధికారంలోకివచ్చిన తర్వాత సీతారామన్‌కు ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా గుర్తింపు పొందారు. ఎప్పటిలా సూట్‌కేసులో కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు బడ్జెట్ సమర్పణ తేదీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారంనాడు ప్రకటించారు. జూలై 22వ తేదీన బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై ఆగస్టు 12వ తేదీతో ముగుస్తాయని,బడ్జెట్ సమావేశాల రెండో రోజైన జూలై 23న కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశా ఎడతారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంత్రి తెలిపారు. భారత ప్రభుత్వం సిఫారసుల మేరకు పార్లమెంటుబడ్జెట్ సమా వేశాలు జరిపేందుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌ను జూలై 23వతేదీన లోక్‌సకు సమర్పిస్తాం' అని రిజిజు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ ఇదే కావడం విశేషం. ఈసారి బడ్జెట్‌లో పలు చారిత్రక బలంగానే ఉన్న నేపథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తీసుకోవాలి : మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి : ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని ఏపీ రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కొండవాండ్లపల్లి వద్ద కారు అదుపుతప్పి టిప్పర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న మంత్రి సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ కడప జిల్లాకు చెందిన యువకులు అంజినాయక్ (29), షేక్ అలీమ్ (32), జితేంద్ర (22), షేక్ అఫ్రోజ్ (30) ప్రమాదంలో మరణించారని, షేక్ ఖాదర్ బాషా (20) అనే యువకుడు గాయపడ్డాడని, అతని పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపుతున్నారని , వీటిని అరికట్టాలని ఆదేశించారు.

# చంద్రబాబు, తదితరుల కేసులు సిబిఐకి అప్పగించాలి

## ఫిల్‌దాఖలు చేసిన స్వర్ణాంధ్ర పత్రిక ఎడిటర్ కొట్టి బాలగంగాధర్ తిలక్
## నిష్పాక్షిక, పారదర్శకమైన దర్యాప్తు కోసం కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలంటూ పిటిషన్

నేలపాడు(అమరావతి): ముఖ్యమంత్రి చంద్రబాబు సహా పలువురు తెలుగు దేశం పార్టీ నేతలు, వ్యాపారవేత్తలపై ఉన్న కేసులన్నీ సిబిఐ, ఈడిలకు అప్పగించేలా ఆదేశాలు జారీ చేయాలంటూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. స్వర్ణాంధ్ర పత్రిక ఎడిటర్ కొట్టి బాలగంగాధర్ తిలక్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, పొంగూరు నారాయణ, కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, వ్యాపారవేత్తలు లింగమనేని రమేశ్, వేమూరు హరికృష్ణ సహా మొత్తం 114 మందిని ప్రతివాదులుగా పేర్కొన్నారు. హోం శాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్తాను వ్యక్తిగత హోదాలో




ప్రతివాదిగా పేర్కొన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం, మద్యం కుంభకోణం, ఏపి ఫైబర్ నెట్ కుంభకోణం, అసైన్డ్ భూముల కుంభకోణం, ఇసుక కుంభకోణం, ఇన్నర్ రింగు రోడ్ అలైన్‌మెంట్‌లో అక్రమాలు తదితర స్కామ్‌లకు సంబంధించి దర్యాప్తు బాధ్యతలను సిబిఐ, ఈడిలకు అప్పగించాల్సిన అవసరం ఉందన్నారు. నిష్పాక్షిక, పారదర్శక, వేగవంతమైన దర్యాప్తు కోసం కేసులను సిబిఐ, ఈడికి అప్పగించాలని అభిప్రాయపడ్డారు.ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచీ డిజిపి, సిఐడి అదనపు డిజి తదితరులందరూ కూడా ఈ కేసుల విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని తిలక్ వివరించారు. ఈ కేసుల్లో సిఐడి, ఈడి ఇప్పటివరకూ చేసిన దర్యాప్తును చంద్రబాబు, ఇతర నేతలకు అనుకూలంగా నీరు గార్చేలా వ్యవహరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో హైకోర్టు ఈ కేసుల దర్యాప్తును సిబిఐ, ఈడికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 8వ తేది నుండి ఉచిత ఇసుక విధానం అమలు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు జూలై 06 విభారె న్యూస్ :- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 8 వ తేది నుండి ఉచిత ఇసుక విధానం అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.శనివారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ఎస్సీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జూలై 8వ తేది నుండి కౌతాళం మండలం గుడికంబాళి స్టాక్ పాయింట్ నుండి ప్రజల అవసరార్థం ఇసుక రవాణాను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గుడికంబాళి స్టాక్ పాయింట్ లో ఇప్పటివరకు 29 వేల 351 టన్నులు ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గుడికంబాలి స్టాక్ పాయింట్ లో అందుబాటులో ఉన్న స్టాక్ ను వెంటనే కౌతాళం తహసిల్దార్ పంచనామా చేసుకొని హ్యాండ్ ఓవర్ చేసుకోవాలని విధంగా చర్యలు తీసుకోవాలని కౌతాళం తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు..అలాగే ఇసుక డిపో వద్ద విఆర్ఎ లేదా విఆర్ఓ లను ఇన్చార్జి లుగా నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.స్టాక్ పాయింట్ లను ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించాలన్నారు.ఇసుక సరఫరాలో అక్రమాలు జరిగితే స్టాక్ పాయింట్ ఇన్చార్జి లే బాధ్యులని కలెక్టర్ హెచ్చరించారు. ఇసుక రవాణా వివరాలను తనకు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అలాగే సి.బెళగల్ మండలంలో 5 డీసిల్టినీగ్ పాయింట్లు.. కొత్తకోట, కె.సింగవరం, ఈర్లదిన్నె, గుడుమాల, పల్లెదొడ్డి ఉన్నాయని, వీటికి పొల్యూషన్



కంట్రోల్ బోర్డ్ నుండి క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే వీటిని కూడా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఆ మేరకు క్లియరెన్స్ వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మైన్స్ శాఖ అధికారులను ఆదేశించారు..ప్రతి డీసిల్టినీగ్ పాయింట్ వద్ద ఒక ఇన్చార్జిని నియమించాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు.. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా, భారం లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇసుక నూతన విధానం అమలులోకి వచ్చినందున అక్రమాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ఎస్సీ)చే ఇసుక టన్నుకు 335 రూపాయలు నిర్ణయించడం జరిగిందన్నారు.. రేవుల్లో ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాన్స్పోర్టేషన్, సీనరేజ్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, జిఎస్టీ ల కోసం మాత్రమే ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు.వినియోగదారులు డిజిటల్ పేమెంట్ ద్వారా మాత్రమే చెల్లింపులు చేయాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ముందు వచ్చిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ మన జిల్లా ఇసుక ఇతర రాష్ట్రాలకు రవాణా జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు..గనుల శాఖ డిడి రాజశేఖర్ మాట్లాడుతూ ఇసుక కోసం వచ్చే ప్రజలు ఇసుక ఆధార్ కార్డు జిరాక్స్ ఖచ్చితంగా తీసుకొని రావాలని సూచించారు.. సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# దాడులతో హింసాకాండకు దిగడం దారుణం

## రేపు మీకు కూడా ఇదే గతి పడుతుంది జాగ్రత్త
## కడప రిమ్స్‌లో వైసిపి కార్యకర్తకు జగన్ పరామర్శ
## టిడిపి కక్షపూరిత దాడులకు పురిగొల్పుతోందని విమర్శలు

పులివెందుల,జూలై6 : దాడుల సంప్రదాయాన్ని ఆపాలని, లేకపోతే రేపు మీకు ఇలాంటే గతి పడుతుందని వైఎస్సార్ సీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలుచేశారు.వైఎస్‌జగన్ శనివారం కడప జిల్లా పర్యటనకు వెళ్లారు. ఈ క్రమంలో కడప రిమ్స్‌కు వెళ్లి వెంపల్లిలో ప్రత్యర్థుల దాడిలో గాయపడిన వైసీపీ కార్యకర్త అజయ్‌కుమార్ రెడ్డిని వైఎస్ జగన్‌పరామర్శించారు. బాధితుడికి తాము అండగా ఉంటామని, ఎవరికి భయపడాల్సిన అవసరంలేదనిధైర్యంచెప్పారు. బాధితుడి గాయాలు, మెడికల్ కండీషన్‌పైవైద్యులనుఅడిగి తెలుసుకున్నారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతోమాట్లాడుతూ.. '25 ఏళ్లయువకుడు అజయ్ కుమార్ రెడ్డినిటీడీపీ శ్రేణులు దారుణంగా కొట్టాయి.ఎందుకంటే తను వైఎస్సార్‌సీపీపార్టీకి ఓటు వేశా దని, అదేపనిగా కావాలని వాహనాల్లో





వెంపల్లెకువచ్చిఅతడి బైక్‌అడ్డుకునిదాడికిపాల్పడ్డారనివైఎస్ జగన్ ఆరోపించారు. పాతికేళ్ల యువకుడిపై ఎందుకంత కోపం, వైసీపీకి సంబంధించిన వ్యక్తులు కనిపిస్తే ఇలాగే దాడులు చేస్తారా అని మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఇలా దాడులు చేసి అమాయకులపై నిర్దాక్షిణ్యంగా దాడులు చేసి ఆసుపత్రి పాలు చేస్తే మీకు కలిగే ప్రయోజనం ఏముంది, ఏం సాధిస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. ఎన్నో ఎన్నికలు జరిగాయి, కానీ పులివెందులలో తొలిసారి తమకు ఓటు వేయని వారిపై ఇలాంటి దాడులు చేయడం కరెక్ట్ కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి భయాందోళన కలిగించే చర్యలకు దిగుతున్నారు. ఇప్పుడు మీరు వేస్తున్న బీజం, చేసే పనులు రేపు పొద్దున టీడీపీ కార్యకర్తలకు చుట్టుకుంటుంది. ఇలా భయందోళన కల్పిస్తే తనకు ప్రయోజనం ఉందని భావిస్తున్నారు.కానీచంద్రబాబు దయచేసి ఈ చెడు సంప్రదాయాన్ని తప్పకుండా ఆపేయండి.ఎప్పటికీమీరే అధికారంలోఉండరు.శిశుపాలుడిపాపాల్లా పెరిగిపోతున్నాయి.వీటిని గమనిస్తున్న ప్రజలు, ఇప్పుడు దెబ్బతిన్న వారు రేపు అటువైపు ఇలాంటి దాడులు చేయడానికి చంద్రబాబు బీజం వేస్తున్నారు. నాయకులుగా మేం ఇలాంటి చర్యలకు దిగకూడదు. దయచేసి వీటిని ఇక్కడితో ఆపేయాలి.

# సంపాదకీయం

ఆదివారం 07-07-2024

## భారత్ లో పేదరికం తగ్గిందా....

దేశ వ్యాప్తంగా పేదరికం భారీగా తగ్గుముఖం పట్టింది. 2011-2012లో, దేశం మొత్తం జనాభాలో 21 శాతం మంది పేదరికంలో ఉన్నారు. కానీ ఇప్పుడు పేదరికం శాతం 8.5కి పడిపోయిందని అధ్యయన నివేదిక వివరించింది. ఈ గణాంకాలు భారత మానవ వనరుల అభివృద్ధి సర్వేలో వెల్లడయ్యాయి.ద్రవ్యోల్బణం సహా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని 'టెండుల్కర్ కమిటీ సూత్రాల' ఆధారంగా దారిద్ర్యరేఖను నిర్ణయించినట్లు నివేదిక వివరించింది. ఈ నివేదిక పేదరికంపై భారత ప్రభుత్వ విధానాన్ని రూపొందించడంలో, అమలు చేయడంలో గణనీయమైన కృషి చేస్తుంది. 2017లో ప్రపంచ సంస్థ అంతర్జాతీయ దారిద్ర్య రేఖను కొనుగోలు శక్తి ప్రమాణాల ఆధారంగా వి2.15కి పరిమితం చేసింది.థింక్ ట్యాంక్ ఎన్‌సీఏఈఆర్ (ఔఅంఇఖీ' హెడ్, ఫైనాన్స్ నిపుణుడు సోనాల్దే దేశాయ్ నేతృత్వంలోని బృందం ఈ అధ్యయనం కోసం నివేదికను సిద్ధం చేసింది. భారతదేశంలోని చాలా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందని నివేదిక పేర్కొంది. 2004-2005లో 38.6 శాతం ఉన్న పేదరికం 2011-12 నాటికి 21.2 శాతానికి తగ్గింది. కోవిడ్ మహమ్మారి సవాలు విసిరినప్పటికీ 2022-2024లో ఇది 8.5 శాతానికి తగ్గుతుంది. ఆర్థిక వృద్ధి, పేదరికం తగ్గింపు వేగవంతమైన సామాజిక రక్షణ కార్యక్రమాలు అవసరమయ్యే వాతావరణాన్ని సృష్టిస్తాయి.ఆర్థిక వృద్ధి యుగంలో అవకాశాలు పెరిగే కొద్దీ దీర్ఘకాలిక పేదరికం తగ్గవచ్చు. పేదరికంలో మగ్గుతున్న ప్రజల ఆర్థిక పురోభివృద్ధికి ఇది యంత్రాంగాన్ని అమలు చేస్తోంది. ఫలితంగా పేదరికం గణనీయంగా తగ్గింది. ఈ మేరకు నివేదికలో పేర్కొంది.2011-12లో గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం రేటు శాతం 24.8గా ఉండేది. ఇప్పుడు అది 8.6కి పడిపోయింది. పట్టణ ప్రాంతాల్లో పేదరికం రేటు శాతం 13.4గా ఉంది. ఇప్పుడు 8.4కి పడిపోయిందిఎస్‌బీఐ ఇటీవల నిర్వహించిన సర్వేతో పోలిస్తే ఈ సర్వే గణాంకాల్లో స్వల్ప పెరుగుదల కనిపించింది. గృహ వినియోగ వ్యయ సర్వే ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం శాతం 7.2 శాతం, పట్టణ ప్రాంతాల్లో ఇది ఒక శాతం. 4.6 శాతంగా ఉందని ఎస్‌బీఐ సర్వే పేర్కొంది.గత మార్చిలో ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రంగరాజన్, ఆర్థికవేత్త ఎస్ మహేంద్ర దేవ్ 2022-23లో భారతదేశ పేదరికం రేటు. 10.8కి పడిపోయిందని తెలిపారు. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారతదేశం పేదరికం స్థాయి 5లోపే ఉందని తెలిపారు.ప్రభుత్వం ఆహార ధాన్యం పంపిణీకి పెద్దపీట వేస్తోంది. దీంతో పాటు రేషన్ పంపిణీ వ్యవస్థ కూడా మెరుగుపడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల కింద ప్రజలు అనేక ప్రయోజనాలు పొందుతున్నందున పేదరికం గణనీయంగా మెరుగుపడింది.ఇప్పుడు దేశ పేదరిక నిర్మూలన మరో స్థాయికి చేరుకోవాల్సిన అవసరం ఉందని నివేదిక సూచిస్తోంది. సామాజిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వ విధానాలు ముందుకు సాగాలి. వ్యాధులు, వివాహాలు, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ఇవే ప్రజలను పేదరికం వైపు నెడుతున్నాయి.మరో వైపు ళ్లుగా సేవాభావంతో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఈ ఎన్నికల్లో దేశ ప్రజలు చూపిన విశ్వాసం పట్ల గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేశానికి సేవ చేసేవారినే ప్రజలు ఆశీర్వదించారని పునరుద్ఘాటించారు. ఎన్డీఏ పాలనను దేశ ప్రజలు మరోసారి సమర్థించారని పేర్కొన్నారు. రాజ్యాంగం ఆర్టికల్స్ అనుసరించేందుకే పరిమితం కాదని.. రాజ్యాంగం లైట్ హౌస్‌లా మార్గనిర్దేశం చేస్తుందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ భావనను విద్యా సంస్థల్లో విద్యార్థులకు చేరవేస్తున్నామని తెలిపారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోందన్న ప్రధాని.. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్త ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.పంచ వ్యాప్తంగా చూస్తే.. 2016 ఆరంభంలో 72.5 కోట్ల మంది నిరుపేదలుగా ఉన్నారు. ప్రస్తుతం 64.34 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. ఇది మొత్తం ప్రపంచ జనాభాలో 8 శాతం.దారిద్ర్య నిర్మూలన లక్ష్యాన్ని నిర్దేశించిన 2016 జనవరి 1వ తేదీ నుంచి 2018 జూలై మధ్య.. ప్రపంచంలో 8.3 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారు.2030 నాటికి దారిద్ర్యాన్ని పూర్తిగా నిర్మూలిం చాలంటే ఇప్పటికే 12 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడి ఉండాల్సింది.2016 ఆరంభంలో ఉన్న 72.5 కోట్ల మంది పేదలను "దారిద్ర్యం నుంచి విముక్తి కల్పించడానికి సెకనుకు 1.5 మందిని చొప్పున పేదరికం నుంచి బయటపడేయాల్సి ఉంది. కానీ.. 1.1 మందిని మాత్రమే పేదరికం నుంచి బయటకు రప్పించగలుగుతున్నాం. ఈ వేగం మరింత నెమ్మదిస్తున్నట్లు అవగతమవుతోంది.

## రామగుండం ఇంద్రనగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

### మత్తు పదార్థాల కట్టడికి తొలిసారి నార్కోటిక్ డాగ్స్ను కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వినియోగం..!

రామగుండం, జూలై 6, (న్యూస్ పల్స్) రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఇంద్రనగర్ లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐజీ అదేశాల మేరకు, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ పర్యవేక్షణలో రామగుండం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడమైనది. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా కాలనీ లో ఇండ్లలలో తనిఖీలు నిర్వహించి కాలనీ వాసులతో ఏసిపి మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. ప్రజల రక్షణ భద్రత పోలీస్ బాధ్యత అని గ్రామంలో కొత్త వ్యక్తులు నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్ మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ త్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మ హత్యలు లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై మరియు వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ మరియు షీ టీమ్ డయల్ 100 గురించి అవగాహన కల్పించడనీ జరిగింది.యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుంది. ఈ క్రమంలో మత్తు పదార్థాల కట్టడికి తొలిసారి నార్కోటిక్ మత్తు పదార్థాలను గుర్తించుటకు శిక్షణ పొందిన, డాగ్స్ ను కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వినియోగించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి, గోదావరిఖని ఎస్ఐ లు సమయ్య, శ్రీనివాస్, సుగుణకర్, గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐలు సనత్ రెడ్డి, వెంకటేష్ మరియు పోలీస్ సిబ్బంది, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పాతబస్తీలో అమిత్ షాపై నమోదైన కేసు ఉపసంహరణ

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన అనంతరం హైదరాబాద్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా పాతబస్తీలో నమోదైన కేసును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్న ఆరోపణలతో అమిత్ షాతో పాటు కిషన్ రెడ్డిపై మొఘల్‌పురా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ఉద్దేశపూర్వకంగా కోడ్ ఉల్లంఘించలేదని పోలీసులు పేర్కొన్నారు. అమిత్ షాపై నమోదైన కేసును వెనక్కి తీసుకుంటున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు.సందర్భం వచ్చినప్పుడల్లా తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ తమ చీకటి పొత్తును కొనసాగిస్తూనే ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మొన్న సింగరేణి బొగ్గు గనులు వేలంకు బీజేపీకి కాంగ్రెస్ మద్దతు ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అరాచక పాలనను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించకుండా మౌనం వహిస్తుందన్నారు. తాజాగా అమిత్ షాపై నమోదైన కేసును కొట్టివేడయం.. ఇలా కాంగ్రెస్, బీజేపీ ఒకరికొకరు సహకరించుకుంటూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త

### సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుందాం
### సైబర్ నేరాలకు చెక్
### సైబర్ నేరాలకు గురైనవారు ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయండి..!
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల జూలై 6, (న్యూస్ పల్స్)జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటూ వారి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ సైబర్ నేరాలకు చెక్ పెట్టాలని, సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ సంప్రదించి పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మన బలహీనతనే సైబర్ నేరగాళ్ల బలం అని తక్కువ సమయంలో డబ్బులు సంపాదన, వ్యక్తి గత విషయాలు పంచుకోవడం మన ప్రమేయం లేకుండా వచ్చే ఓటిపి షేర్ చేయడం, ఆన్లైన్ లో ఉద్యోగాల కోసం వెతకడం, ఆన్లైన్ కస్టమర్ కేర్ నంబర్స్ వెతకడం, మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత లింక్స్ పెరితో ఎరవేసి క్లిక్ చేయగానే మన అకౌంట్ లో ఉన్న డబ్బుకు ఊడ్చేస్తారని, ఇలాంటి సైబర్ మోసాలు ఎక్కవగా జరుగుతున్నయని, ఇట్టి సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.సైబర్ మోసగాల్లో చేతిలో మోసపోయిన బాధితుల కోసం జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ వారియర్స్ ని నియమించడం జరిగిందని సైబర్ నేరాలకు గురైనవారు నేరుగా మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో లేదా ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయలని తెలిపారు.జిల్లాలో వారం రోజుల వ్యవధిలో వ్యవధిలో నమోదైన సైబర్ కేసులు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి క్రిప్టో కరెన్సీ గురించి మరియు ట్రేడింగ్ గురించి సలహాలు ఇస్తామని చెప్పి వాట్సాప్ లో ఒక నెంబర్ నుంచి మెసేజ్ వచ్చింది అది చూసి నిజమే అనుకొని వాళ్లతో కాంటాక్ట్ అవ్వగా ఒక వాట్సాప్ గ్రూప్ లో యాడ్ చేసి ట్రేడింగ్ గురించి సలహాలు ఇస్తూ ఒక ఆప్ లో ఇన్స్టాల్ చేస్తే ఎక్కువ అమౌంట్ వస్తాయని నమ్మించి ఒక ఫేక్ యాప్ లో ఇన్వెస్ట్మెంట్ చేపించారు తర్వాత విదిరా చేసుకుందామంటే ఇవ్వలేదు బాధితుడు 2,62,000 నష్టపోయాడు.వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రేడింగ్ గురించి సలహాలు ఇస్తామని చెప్పి ఒక వాట్సాప్ గ్రూప్ లో ఆడ్ చేసి మొదటగా ట్రేడింగ్ ఒక యాప్ లో ఇన్వెస్ట్ చేపించగా కొంత తక్కువ అమౌంట్ను రిటర్న్ ఇవ్వడం జరిగింది దాంతో అది నిజమైన ట్రేడింగ్ యాప్ అనుకొని బాధితులు అందులో ఇన్వెస్ట్ చేసి దాదాపుగా 28,75, 000 వేల రూపాయలు నష్టపోయారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు ఫేస్బుక్లో బైక్ అమ్ముతారు అని చూసి వాళ్లకు కాంటాక్ట్ అవ్వగా బైక్ ని తక్కువ ధరకే ఇస్తామని నమ్మించి చాట్ చేసి రూపంలో వివిధ చాట్ చేశాను చెప్పి బాధితులు వద్ద నుంచి దాదాపుగా 44,500 రూపాయలు తీసుకోవడం జరిగింది.-తర్వాత బాధితునికి ఫ్రాడ్ అని తెలిసి 44,500 రూపాయలు నష్టపోయారు.సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.లోన్ యాప్ లకు దూరంగా ఉండాలి.కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్ లో అస్సలు వెతకవద్దు. ఆయా సంస్థల అధికారిక వెబ్ సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నంబర్లను పొందాలి.అపరిచిత నంబర్ల నుంచి ఫేస్ బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దు.లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్ లను నమ్మవద్దు.అన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దు. వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దు.లాంటా యాప్స్ లలో ఆర్మీ సోల్జర్లం, ఆఫీసర్లం అంటూ ఎవరైన సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దు.ఈజీ రిటర్న్స్, కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు.×పాస్వర్డ్, ఓటీపీ, పిన్ లాంటి వివరాలను ఎట్టిపరిస్థితుల్లో ఎవరికీ షేర్ చేయవద్దు మీకు లాటరీ తగిలిందంటూ ఎవరైనా మెసేజ్ చేసినా, మెయిల్ పంపించినా స్పందించవ ద్దు.సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేయాలి.

## ఆ ఏడుగురితో రాజీనామా చేయించాలి.. రాహుల్ గాంధీకి సవాల్ విసిరిన నిరంజన్ రెడ్డి

హైదరాబాద్ : కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రాజకీయ విలువలకు కట్టుబడి ఉంటే కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలతో వారి ఎమ్మెల్యేల పదవులకు రాజీనామా చేయించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతామని రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రకటించారు. రాజ్యాంగాన్ని పట్టుకుని ప్రమాణస్వీకారం చేసిన రాహుల్ గాంధీ మరో చేత్తో బీఆర్ఎస్ నేతల చేతులు పట్టుకుంటున్నారు. అలాంటప్పుడు రాహుల్ గాంధీ రాజ్యాంగ విలువలను కాపాడుతున్నారా..? అంటే లేదనే చెప్పాలి. ఇతర పార్టీల వారు కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వస్తే




రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ ఎందుకు అనడం లేదు. పార్లమెంట్‌లో నాగరిక పౌరుడిగా ప్రశ్నిస్తానంటూనే రాష్ట్రాల్లో ఏం చేస్తున్నారు.. పచ్చి అవకాశవాదానికి నిదర్శనంగా ఉంది రాహుల్ గాంధీ తీరు అని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.మొన్నటి ఎన్నికల్లో మోదీ కష్టంగా గెలిచారు. మీరు దేశానికి ఏదో గొప్ప చేయబోతున్నామని చెప్పుకుంటున్నారు. కానీ పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే రాజకీయ పక్షాలు మిమ్మల్ని వదిలిపెట్టరు. కాంగ్రెస్ చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలను ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేదా..? ఆ ధైర్యం లేనప్పుడు భారత పార్లమెంట్‌ను భవిష్యత్‌లో ఎలా నడిపిస్తారు. ఇతరులకు పుట్టిన కొడుకులను నా కొడుకులు అని నామకరణం చేస్తే గొప్పతనం అవుతందా..? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు. వివిధ అంశాలతో రాహుల్ గాంధీకి నాలుగు పేజీల లేఖను పంపిస్తున్నాం అని మాజీ మంత్రి తెలిపారు.

## కేరళలో మరో బ్రెయిన్ ఈటింగ్ అమీబా కేసు..

తిరువనంతపురం: కేరళలో బ్రెయిన్ ఈటింగ్ అమీబా కలకలం సృష్టిస్తున్నది. రాష్ట్రంలోని పయ్యోలి జిల్లాలో మరో కేసు నమోయింది. 14 ఏండ్ల బాలుడికి మెదడును తినేసే అమిబా సోకింది. ప్రస్తుతం అతడు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. దీంతో రాష్ట్రంలో మెదడును తినే అమిబా బారినపడిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఈ వైరస్‌బారిన పడినవారిలో ఇప్పటికే ముగ్గురు చనిపోయిన విషయం తెలిసిందే. వారంతా చిన్నారులే కావడం గమనార్హం.జూలై 1న అతడు దవాఖానలో చేరాడని, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించామని వైద్యులు వెల్లడించారు. వెంటనే చికిత్స ప్రారంభించాని తెలిపారు. విదేశాల నుంచి మందులు తెప్పించి అందిస్తున్నామని, ప్రస్తుతం ఆ బాలుడు కోలుకుంటున్నాడని చెప్పారు. కాగా, ఇటీవల మలప్పురం జిల్లాలో ఓ ఐదేండ్ల బాలిక అమీబిక్ మెనింగో ఎన్‌సఫాలిటిస్‌తో మరణించింది. మే 13 నుంచి ఆ బాలికకు కోజికోడ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాల దవాఖానలో చికిత్స జరిగింది. వారానికిపైగానే వెంటిలేటర్‌పై గడిపింది.

## నీట్ యూజీ కౌన్సెలింగ్ వాయిదా

దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ 2024 పేపర్ లీక్ కావడం, గ్రేస్ మార్కుల కేటాయింపు వ్యవహారం గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వివాదం వేళ నీట్ యూజీ కౌన్సెలింగ్ వాయిదా పడింది. తదుపరి నోటీసులు వచ్చేంత వరకూ కౌన్సెలింగ్‌ను వాయిదా వేస్తున్నట్లు అధికార వర్గాలు శనివారం వెల్లడించాయి.నీట్ యూజీ-2024 పరీక్ష పేపర్ లీక్ కావడం, గ్రేస్ మార్కుల కేటాయింపు వివాదం గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. పేపర్ లీక్ కావడంతోపాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఏకపక్షంగా గ్రేస్ మార్కులు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ పలువురు విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలోనే పలువురు నీట్ యూజీ ఎగ్జామ్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం నీట్ పరీక్షల్లో అక్రమాలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై సమాధానం చెప్పాలని కేంద్రం, ఎన్టీయేకి నోటీసులు జారీ చేసింది. ఈ వివాదంపై ఎల్లుండి అంటే జులై 8న సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి.



# టార్గెట్ ద్వారంపూడి...కథ ముగిసినట్టేనా

కాకినాడ, జూలై 6, కాకినాడ జిల్లాల్లో జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తల నోట ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేరే వినబడుతుంది. గత ప్రభుత్వం హయాంలో ఆయన డైరెక్షన్ లో జరిగిన వ్యవహారాలన్నింటిపై ఫోకస్ పెట్టేస్తున్నారు. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పవన్‌కు చేతనైతే కాకినాడ సిటీలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. అంతే కాకుండా పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగతంగా విమర్శలు చేశారు. జనసేనకు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మధ్య వైరం పెరిగింది. పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి నివాసం ఎదుట ఆందోళనకు యత్నించిన జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలపై ఆయన అనుచరులు దాడి చేశారు. దీంతో అప్పట్లో పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. వివిధ సభల్లో ద్వారంపూడిపై జనసేనాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చీడపురుగు మదమెక్కి మాటలాడుతోందంటూ తీవ్ర పదజాలంతో మండిపడ్డారు. దీనికి ద్వారంపూడి కూడా స్పందించి? అదే రీతిలో కౌంటర్ ఇచ్చేవారు. ఇలా ఎన్నికల వరకు ఈ తంతు కొనసాగింది.అలాగే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కాకినాడ పోర్టును అడ్డా పెట్టుకొని ఆఫ్రికా దేశాలకు అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్నారనే ఆరోపణలు వినిపించాయి. కాకినాడలో ఆయన అనుచరుల రౌడీయిజం, కబ్జాలు వంటి ఆరోపణలు అనేకం ఉన్నాయి. జిల్లాల్లో మొత్తం ఆయన పెత్తనమే ఉండేది. కలెక్టర్, ఎస్పీ నుంచి అందరు అధికారులు ఆయన చెప్పుచేతుల్లోనే ఉండేవారన్న టాక్ ఉండేది.తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ కాకినాడలో జరిగిన వ్యవహారాల్లో తలదూర్చేవారు కాదు. అందుకు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డే కారణంగా చెబుతుంటారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కూరసాల కన్నబాబు మంత్రిగా ఉండి, కాకినాడ వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించారు. ఆయన జోక్యాన్ని చంద్రశేఖర్ రెడ్డి అడ్డుకున్నారు. దీంతో వారిద్దరి మధ్య కూడా కొంత కాలం జగడం నడిచింది. మళ్లీ జగన్మోహన్ రెడ్డి జోక్యంతో అది సమిసిపోయింది.ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాస్కర్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గానూ, తమ్ముడు వీరభద్రరెడ్డి రాష్ట్ర రైసు మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు. దీంతో అక్రమ బియ్యం తరలింపు చంద్రశేఖర్ రెడ్డి సులువుగా చేశారని ఆరోపణలు ఉన్నాయి.ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీతో గెలిచింది. జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలంతా ఓటమి చెందారు. దీంతో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి లెక్కలు తీసే పని షురూ అయిందన్న టాక్ వినిపిస్తోంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు తీసుకున్న తరువాత తొలి పర్యటన కాకినాడలోనే చేశారు. మూడు రోజుల పాటు ఆయన కాకినాడ సిటీ, పిఠాపురంలోనే పర్యటించారు. చంద్రశేఖర్ రెడ్డి చిట్టా మొత్తం తీశారు.అలాగే రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా తొలి పర్యటన కాకినాడలోనే చేశారు. అంతకు ముందు కృష్ణా జిల్లాలో అడపదడపా చేసినా? రెండు రోజుల పాటు సుధీర్ఘంగా పర్యటించింది మాత్రం కాకినాడలోనే..! నాదెండ్ల మనోహర్ రెండు రోజుల పాటు కాకినాడ సిటీలో పర్యటించి ద్వారంపూడి చంద్రశేఖర్ లెక్కలతో పాటు మరికొన్ని అంశాలపై ఆరా తీశారు. దీంతో ద్వారంపూడే వ్యవహారాలను బయటికి తీయటంతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి లెక్కలను బయటికి తీయటమే టార్గెట్ అని స్పష్టం అయింది.తన పర్యటనలో భాగంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ?. పేదలకు అందాల్సిన బియ్యం విదేశాలకు తరలించారని వ్యాఖ్యానించారు.కాకినాడలో విశ్వప్రియ ఎక్స్‌పోర్ట్స్ గోడన్‌లో అక్రమంగానిల్వచేసిన4,700టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేయించారు. దీంతో ద్వారంపూడిని జైలుకు పంపే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని జిల్లాలోచర్చ జరుగుతుంది. జనసైనికులు సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ అన్న మాట నిలబెట్టుకున్నారని తెగ పోస్టులు పెడుతున్నారు. మొత్తంగా ఎన్నికల తర్వాత కూడా కాకినాడ రాజకీయాలు ఉత్కంఠగా సాగుతున్నాయి?!

# జగనా... ఇది తగునా



నెల్లూరు, జూలై 6, ఏపీ మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి తీరులో ఎలాంటి మార్పు కనిపించలేదు. తాననుకున్నదే నిజమనే భావనతోనే ఆయన కొనసాగుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ప్రజల్లోకి వచ్చిన జగన్ నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని పరామర్శించారు. దాదాపు అరగంట పాటు ములాఖత్‌లో పిన్నెల్లితో మాట్లాడారు. ఆ తర్వాత బయటకు వచ్చి మీడియా ముందు తన ఆవేశం, అక్రోశాన్ని ప్రదర్శించారు.ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని, అందుకు మూల్యం చెల్లించుకుంటారని తీవ్ర స్థాయిలో జగన్ హెచ్చరించారు. జగన్ రాజకీయంగా చేసిన విమర్శలు, వాదనల మాటెలా ఉన్నా ఆయన తీరులో మాత్రం ఎలాంటి మార్పు కనిపించలేదు. తాను ఎవరి ప్రశ్నలకు జవాబు ఇవ్వాల్సిన అవసరం లేదనే ధోరణితోనే నెల్లూరు పర్యటన సాగింది.నెల్లూరు సెంట్రల్ జైలు వద్ద మీడియాతో మాట్లాడే క్రమంలో జగన్మోహన్ రెడ్డి కాగితాలు చూడకుండానే, తడబడకుండా తాను చెప్పాలనుకున్నది చెప్పారు. దాదాపు 15-20 నిమిషాల పాటు తన మనసులో ఉన్న భావాలను వ్యక్తం చేశారు. కానీ గత ఐదేళ్లల్లో ఏనాడు కాగితం లేకుండా మాట్లాడే సాహసం కూడా జగన్ చేయలేదు. అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో ఢిల్లీ పర్యటనలో ఓసారి, కోవిడ్ సమయంలో రెండు సార్లు మాత్రమే జగన్ అధికారంలో ఉండగా మీడియాతో నేరుగా మాట్లాడారు. మిగిలిన ప్రతి సారి కాగితాలు చూసి చదవడమో, ఎడిటింగ్ చేసిన వీడియోలను రిలీజ్ చేయడానికో పరిమితం అయ్యారు.ఐదేళ్లలో జనంతో పూర్తిగా సంబంధాలను కట్ చేసుకుని పాలన సాగించడమే జగన్ ఓటమి కారణమైంది. ఎన్నికల ఫలితాల తర్వాత కూడా జగన్‌ను కలిసేందుకు అభిమానులు, నాయకులు, పార్టీ వర్గాలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తాడేపల్లి, పులివెందుల, బెంగుళూరులో పెద్ద ఎత్తున అ?భిమానులు కలిసేందుకు వెళ్లినా ఎవరికి ముఖం కూడా చూపలేదు. బెంగుళూరు నుంచి తిరుగు ప్రయాణానికి ముందు స్వయంగా జగన్ చెప్పడంతోనే సందర్శకుల్ని అనుమతించినట్టు తెలుస్తోంది. ప్రశ్నలకు జవాబు చెప్పడం, ప్రశ్నను ఆహ్వానించడం అనేవి జగన్ పెద్దగా ఇష్టపడరు.రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్ల నుంచి అదే ధోరణి జగన్‌లో ఉంది. మొదట్లో మీడియా తనకు వ్యతిరేకం కాబట్టి వారితో మాట్లాడాల్సిన అవసరం తనకు లేదని భావిస్తున్నట్టు సన్నిహితులు చెప్పవారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రతిపక్షంలో ఉన్నపుడు,గత ఐదేళ్లలో కూడా ఇదే తీరుతో జగన్ వ్యవహరించారు. ఆయన చెప్పేది అంతా వినాలని భావిస్తారే తప్ప జనం ఏమనుకుంటున్నారో, జనం చెప్పేది వినాలని మాత్రం ఎప్పుడూ అనుకోలేదు.తనకు తానుగా ప్రజల నుంచి పూర్తిగా దూరం జరిగిపోయారు. తాడేపల్లి నివాసంలో స్వీయ నిర్బంధం విధించుకుని అంతా అద్భుతంగా జరిగిపోతుందనే భావనలో ఐదేళ్లు గడిపేశారు. జనానికి తాను పూర్తిగా మేలు చేశానని చెప్పుకున్నారే తప్ప, జనం పడుతున్న ఇబ్బందులు, లోపాలను గుర్తించే ప్రయత్నం చేయలేదు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలు బ్రహ్మాండంగా పనిచేస్తాయి, ప్రజలకు మరేమి అవసరం లేదనే ధోరణితో జగన్ సాగారు. ఆయన చుట్టూ ఉన్న సలహాదారులు సైతం జగన్ మనసెరిగి ప్రవర్తించారు. తనకు నచ్చని విషయాన్ని స్వీకరించే అలవాటు జగన్‌కు లేదని తెలుసుకుని లౌక్యం ప్రదర్శించారు.వైనాట్ 175 అంటూ అంతులేని ఉత్సాహంతో ఎన్నికలకు వెళ్లి బోల్తా పడిన తర్వాత కూడా జరిగిన తప్పుల్ని జగన్ గుర్తించలేక పోతున్నారు.ప్రభుత్వ డబ్బులతో సర్వేలు, నివేదికల పేరిట కోట్లాది రుపాయల సొమ్ము చేసుకున్న వాళ్లు ఎవరు ఇప్పుడు తాడేపల్లిలో కనిపించడం లేదు. ఇంకా జగన్ తన పక్కన ఏ దారి లేక మిగిలిన భజన బృందం మాటల్ని గుడ్డిగా నమ్మేస్తూ జనంలోకి వచ్చి అసందర్భంగా మాట్లాడేస్తున్నారు.పోలింగ్ కేంద్రంలో ఈవిఎంలను పగులగొట్టడం తప్పే కాదని, పిన్నెల్లి మంచి వాడంటూ కితాబివ్వడం ప్రజలకు ఎలాంటి సందేశాన్నిస్తాయని ఆలోచించు కోలేదు. అదే సమయంలో ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేలా తనను తాను సరిదిద్దు కోగలిగితేనే రాజకీయంగా జరిగిన నష్టం తగ్గుతుంది.

# ఇసుక ఫ్రీ అయితే... కానీ కండిషన్స్ పై క్లారిటీ



విజయవాడ, జూలై 6, ఏపీలో ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూలై 8నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఇసుక అందుబాటులోకి రానుంది. అయితే ఇసుకను ప్రజలు ఎలా పొందాలనే దానిపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు.ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక ధరలు చుక్కలనంటుతున్నాయి. యూనిట్ లేదా టన్ను ధర గరిష్టంగా రూ.10వేలు పలుకుతోంది. ధర చెల్లించడానికి సిద్ధమైనా గత నెల రోజులుగా మార్కెట్లో ఇసుక దొరకడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందించాలనే నిర్ణయం తీపికబురే అయినా దాని ఫలితాలు ప్రజలకు ఏ మేరకు అందుతాయనేదే ప్రశ్నార్ధకం. రాష్ట్ర వ్యాప్తంగా 40లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉంది. ప్రధానంగా కృష్ణా, గోదావరి, పెన్నా నది పరివాహక ప్రాంతాల్లోని ఇసుకే రాష్ట్రంలో నిర్మాణ రంగానికి ఆధారంగా ఉంటోంది. గత ఐదేళ్లలో ఇసుక ధరలు అమాంతం పెరిగిపోయాయి. రిటైల్ మార్కెట్లో లెక్కిస్తే ఇదంతా వేల కోట్ల కుంభకోణంగా మారింది. దశల వారీగా చేతులు మారుతూ వినియోగదారుడికి వచ్చేసరికి భారీగా చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రస్తుతం ఇసుక రెండు రకాలుగా ప్రజలకు చేరుతోంది. నదీ తీరాలు, డ్రెడ్జింగ్ ద్వారా ఇసుకను తవ్వి రీచ్‌ల నుంచి నేరుగా స్టాక్ పాయింట్లకు తరలిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీటి ప్రవాహం లేనపుడు నేరుగా తవ్వుకుని అమ్మేస్తున్నారు. గత ఐదేళ్లలో టన్నుకు రూ.475 చొప్పున ఇసుకను విక్రయించారు. ఇప్పుడు ఇసుక ఉచితం అంటున్నా దాని ప్రయోజనాలు ప్రజలకు ఏ మేరకు అందుతాయనే సందేహాలు ఉన్నాయి.ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల నుంచి కస్టమర్‌కు చేరేలోపు దాని ధర విపరీతంగా పెంచేస్తున్నారు. పట్టణాలు, కార్పొరేషన్లకు దూరంగా ఇసుక రీచ్‌లు ఉండటంతో ఇసుక విక్రేతలు చెప్పిన ధరకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రస్తుతం విజయవాడలో టన్ను ధర రిటైల్ మార్కెట్‌లో రూ.9-10వేలు పలుకుతోంది. ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందించినా దాని ధర రూ.3-4వేలకు తగ్గించకూడదని సిండికేట్లు భావిస్తున్నాయి. రవాణా, డీజిల్, డ్రైవర్ జీతాలు, వాహనం తరుగుదల ఇలా రకరకాల లెక్కలు వేసి ఇసుక అమ్మకాల్లో కనీస లాభం ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.సామాన్య ప్రజలు, భవన నిర్మాణదారులు నేరుగా ఇసుకను తవ్వుకుని, నిర్మాణాలు జరిగే ప్రాంతానికి తరలించుకునే అవకాశం ఉండదు. దానికి మరొకరి మీద ఆధార పడాల్సి ఉంటుంది.కల్పిస్తామని చెబుతున్నాఅది ఏ మేరకు ఫలితాలను ఇస్తుందనేది ప్రశ్నార్ధకమే. ఇసుకను ప్రభుత్వం ఉచితంగా ఇచ్చినా ఏదో రూపంలో దాని మీద సంపాదించేందుకు ఇప్పటికే దళారుల ప్రయత్నాలు మొదలయ్యాయి.

# 9, 16 బ్రేక్ దర్శనాలు రద్దు...

తిరుమల, జూలై 6,: శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం కీలక అప్డేట్ ఇచ్చింది. శ్రీవారి ఆలయంలో జూలై 16న సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో జూలై 9వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఉంటుందని ప్రకటించింది. దీంతో జూలై 9 , 16వ తేదీల్లో తిరుమలలో బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది.తాజా నిర్ణయం కారణంగా జూలై 8, 15వ తేదీల్లో ఎలాంటి సిఫారసు లేఖలు స్వీకరించబడవని టీటీడీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని ఓ ప్రకటనలో కోరింది.సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహిస్తుంటారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే తిరుమంజనం కార్యక్రమం సుమారు 5 గంటలపాటు కొనసాగుతుందని టీటీడీ తెలిపింది. తిరుమంజనం కార్యక్రమం అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. తిరుమంజనం కారణంగా మంగళవారంనాడు నిర్వహించే అష్టదళపాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో జులై నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. జులై 13, 20, 27వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీసీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం, సాయంత్రం 5 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహిస్తారు.జులై 16న ఆణివార ఆస్థానం ఉంటుంది. జులై 30 నుండి ఆగస్టు 2వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగ?తాయని తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది.శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జూలై 10 నుండి 12వ తేదీ వరకు సాక్షాత్కార వైభవోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది.ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు.ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు.

# చిత్తూరు..ప్లేట్ ఫిరాయించేశారు

తిరుపతి, జూలై 6 చిత్తూరు జిల్లాలో వైసీపీకి షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులంతా టిడిపిలో చేరేందుకు సిద్ధపడిన సంగతి తెలిసిందే. తాజాగా చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్, ఇతర కార్పొరేటర్లు టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధమైంది. వారంతా మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు సిద్ధపడటం విశేషం. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చిత్తూరులో మెజారిటీ కార్పొరేషన్ లో అప్పటి అధికార వైసిపి ఏకగ్రీవాలు చేసుకుంది. ఏకపక్ష విజయాలను సొంతం చేసుకుంది. కానీ ఇప్పుడు సీన్ మారింది. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో.. చిత్తూరు కార్పొరేషన్ కార్యవర్గమంతా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధపడటం విశేషం.చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి తో సహా పలువురు కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. స్థానిక టిడిపి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో చాలామంది కార్పొరేటర్లు టిడిపిలో చేరేందుకు సిద్ధమయ్యారు. దీంతో వైసిపి పాలకవర్గం పదవి కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమితో చిత్తూరు జిల్లాలో ఆ పార్టీ కకావికలమవుతోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ప్రతినిధులు పక్క చూపులు చూస్తున్నారు. ఫ్యాన్ పార్టీలో కొనసాగితే పొలిటికల్ ఫ్యూచర్ ఉండదని భావిస్తున్న చాలామంది ప్రతినిధులు పార్టీ మారేందుకు సిద్ధపడుతున్నారు. అయితే అధికార టిడిపి నుంచి అంతగా సానుకూలత రావడం లేదు. అయితే చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచే వైసీపీకి షాక్ ఇవ్వమని భావిస్తున్నారు. తొలుత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని వ్యూహం పన్నారు.

# కాంగ్రెస్ వేదికపై విజయమ్మ...



విజయవాడ, జూలై 6, (న్యూస్ పల్స్) ఏపీలో కీలక రాజకీయ పరిణామం. మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలపై ఉత్కంఠ కొనసాగుతోంది. తండ్రి పేరుతో జగన్ పార్టీ పెట్టారు. అధికా రంలోకి రాగలిగారు. గత ఐదేళ్లలో వైయస్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధికారిక కార్యక్రమం గా ప్రకటించి మరి వేడుకలు జరిపారు. కానీ ఈ ఏడాది అధికారానికి వైసీపీ దూరం కావడంతో? కేవలం ఇడుపులపాయలో నివాళులు అర్పించేందుకు మాత్రమే జగన్ ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ తరఫున అట్టహాసంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించేందుకు షర్మిల సిద్ధపడుతున్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకులతో పాటుకీలకనేతలంతా హాజరయ్యేఅవకాశంఉంది. అయితే వారితో విజయమ్మ వేదిక పంచుకోనుండడం హాట్ టాపిక్ గా మారింది.కడప ఎంపీగా ఉంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని విభేదించారు జగన్. నాడు జగన్ కు అండగా నిలిచి కాంగ్రెస్ అధినాయకత్వంతో విభేదించారు విజయమ్మ. షర్మిల సైతం కాంగ్రెస్ అగ్రనాయకత్వంపై తీవ్ర విమర్శలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారింది. ఆ కుటుంబం స్వరంలో మార్పు వచ్చింది. భవిష్యత్తును వెతుక్కుంటూ షర్మిల కాంగ్రెస్ పంచన చేరారు. విజయమ్మ సైతం ఆమెను ఆశీర్వదించక తప్పలేదు.ఇప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను షర్మిల కాంగ్రెస్ పార్టీ తరఫున నిర్వహిస్తుండడంతో విజయమ్మ తప్పనిసరిగా హాజరు కావాలి. గతంలో కాంగ్రెస్ తన కుటుంబానికి తీవ్ర అన్యాయం చేసిందని పలుమార్లు విజయమ్మ విమర్శలు చేశారు. ఇప్పుడు అదే కాంగ్రెస్ నేతలతో వేదిక పంచుకునేందుకు సిద్ధమవుతున్నారు. కేవలం షర్మిల కాంగ్రెస్ పార్టీలో ఉండడంతో విజయమ్మకు ఈ అనివార్య పరిస్థితి ఏర్పడింది.ఈ ఎన్నికల్లో వైసిపి దారుణ పరాజయం పాలయ్యింది. అదే సమయంలో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంది.అటు కర్ణాటకతో పాటు తెలంగాణలో సైతం అధికారంలో ఉంది. సరిగ్గా ఈ సమయంలో ఏపీలో సైతం బలపడడానికి అవకాశం కలిగింది. అందుకే వైయస్ జయంతి వేడుకలను బలప్రదర్శనగా భావిస్తున్నారు షర్మిల.

# నూజివీడు ఇకనుండి స్మార్ట్ సిటీ

నూజివీడు, (జులై 6) : రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో మూడురోజులుగా నూజివీడు పట్టణంలో పారిశుధ్య పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. పట్టణంలోని డ్రైనేజ్ లలో సిల్ట్ పూడిక తీత మరియు శానిటేషన్ పనులు అతివేగంగా కొనసాగుతున్నాయి. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని మంత్రివర్యులు చేసిన హెచ్చరికలతో మున్సిపల్ సిబ్బంది ముని పెన్నడూ లేనివిదంగా మొత్తం పట్టణంలోని డ్రైనేజ్ లు శుభ్రం చేయడం, ఖాళీ స్థలాల్లో దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లడం, అన్ని వార్డుల్లోనూ రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, రోడ్ల ఇరువైపులఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం తదితర పారిశుధ్య పనుల నిర్వహణపై నూజివీడు పట్టణ ప్రజలు సర్వత్రా హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయడం, త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేసి, ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆరోగ్యకరమైన జీవనం కొనసాగిస్తామని దీనికంతటికీ కారణమైన మంత్రి కొలుసు పార్థసారథి, మున్సిపల్ సిబ్బందికి నూజివీడు పట్టణ ప్రజలు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆశిస్తూ అభివృద్ధిలో మా వంతు సహాయసహకారాలు అందిస్తామని నగర వాసులు చెబుతున్నారు.

# నందికొట్కూరు టిడిపి లో వర్గ విభేదాలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 06- నందికొట్కూరు టిడిపి పార్టీ లో వర్గ విభేదాలు మొదలయ్యాయని పలువురు చర్చించుకుంటున్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం మహిళను అవమాణించిన వైసీపీ కో - అప్షన్ సభ్యుడు శ్రీనివాసరెడ్డిని ఎన్నికల ముందు టీడీపీలో చేర్చుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలో చైర్మన్ తో పాటు 20 మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరితే అది పెద్ద నేరమైనట్లు అవాకులు, చావాకులు మాట్లాడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ . కాకరవాడ చిన్న వెంకటస్వామి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ అబ్దుల్ సుకుమార్, బి. సి సెల్ మహిళా అధ్యక్షురాలు శైలజాలు అన్నారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న టీడీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగే దొంగ అన్నట్లుంది ఎమ్మెల్యే జయసూర్య మాటలు ఉన్నాయని వారు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరుతున్నారని, అందులో భాగంగానే నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారని, నీ చేతగానితనం కప్పి పుచ్చుకునేందుకు బైరెడ్డి పై ఆరోపణలు చేయడం మంచిదికాదని నీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిర్యాదు చేస్తున్నామని వారు వివరించారు. ఇటీవల తాము అమరావతి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిపార్లమెంట్ టీడీపీ ఇంచార్జినీ అంటూ మాండ్ర శివానందరెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని చెప్పగా ఎంపీ లుగా గెలిచాం, ఇంకా పార్లమెంట్ ఇంచార్జిలేంటని ప్రశ్నించారని, ఆ పదవులు ఎన్నికల తర్వాత రద్దు అయ్యాయాని ముఖ్యమంత్రి గారు చెప్పారని వారు వివరించారు. హుందాగా ఎమ్మెల్యే పదవికి గౌరవం తేవాలని, ఎమ్మెల్యే పదవికి మచ్చ తీసుకురావద్దని ఎమ్మెల్యే జయసూర్యకు వారు హితవు పలికారు. మరో సారి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిపై నోరు పారేసుకుంటే ఎమ్మెల్యే అని చూడకుండా తగిన బుద్ధిచెబుతామని టీడీపీ నాయకులు ఎమ్మెల్యే జయ సూర్యను హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ముజిపర్ రహేమాన్, అబ్దుల్లా, జనార్ధన్ నాయుడు, యస్వంత్, దళిత నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనం ఎరువుల దుకాణాల పై విజిలెన్స్ దాడులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 06--నంద్యాల పట్టణంలో వ్యవసాయ అధికారులు మరియు విజిలెన్స్ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు, డీడీఏ సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆధ్వర్యంలో సాయి ఆగ్రో. దుర్గభవాని. రాయల్ ఆగ్రో. ఏజెన్సీ దుకాణాలను తనిఖీ చేశారు. అలాగే రెండో టీం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గణపతి సీడ్స్. అన్నదాత. రైతు మిత్ర సీడ్స్. ధరణి సీడ్స్. జయసాయి ఆగ్రో ఏజన్సీ. శ్రావణ లక్ష్మి సీడ్స్. తనిఖీలో భాగంగా పలు విత్తన దుకాణాలయందుతనిఖీచేయగాసరైనద్రువపత్రాలు సమర్పించనందున15,43,675 లక్షల విలువ గల విత్తనాలను పురుగు మందులను అమ్మకపు నిలుపుదల చేయడం జరిగిందన్నారు ఈసందర్భంగావారు మాట్లాడుతూవిత్తనదుకాణాలయజమానులు అనుమతిఉన్నవిత్తనాలు మాత్రమే విక్రయించాల న్నారు, సరైన దృవ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు, నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలన్నారు,ఎమ్ఆర్పీ కంటే ఎక్కువ ధరకు డి విక్రయిం చరాదని తెలిపారు. విత్తనం కొన్న ప్రతీ రైతుకు రశీదును ఇవ్వాలన్నారు .. స్టాక్ బోర్డు ప్రతీరోజూ అప్డేట్ చెయ్యాలని స్టాక్ బుక్ 6 మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ సరిగాఉండేట్లు చూసుకోవాలని హెచ్చరించారు. విత్తన చట్టం 1966 కి కి అనుగుణంగాఅన్ని పాటించాలని సూచిం చారు. ఈ తనిఖీల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్. విజిలెన్స్ అధికారులు సునీల్ కుమార్. సిద్ధయ్య.నంద్యాల మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు. అయూబ్‌బాష.కళ్యాణ్‌కుమార్. పాల్గొన్నారు.

## మంత్రి ని కలిసిన మున్సిపల్ ఉద్యోగ సంఘం నాయకులు



విభారె న్యూస్‌నంద్యాలమాప్రతినిధి జూలై 06-రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ను నంద్యాల మున్సిపల్ సబార్డినేట్ సర్వీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు శనివారం టిడిపి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. తమ సమస్యలను పరిష్కరించాలని మంత్రి గారికి వివరించారు. ప్రమోషన్స్ రావడం లేదని. నంద్యాల మున్సిపాలిటీ ని కార్పొరేషన్ స్థాయికి పెంచాలని. అలాగే కొత్తగా ఏర్పడిన మున్సిపాల్టీ యందు పర్మినెంట్ ఉద్యోగులను నియమించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సబార్డి నెట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎమ్. అబిదాబేగం. సెక్రటరీ వెంకట కృష్ణ. ఉమెన్స్ సెక్రటరీ లక్ష్మి ప్రసన్న. వైస్ ప్రెసిడెంట్ గులాం ఉశేని. పట్టణ మున్సిపల్ అధ్యక్షుడు వర్ర మద్దిలేటి. ఈసీ నెంబర్లు. చాంద్ బాషా. శిల్పా. రేణుక. సత్తార్. ప్రసాద్. యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు తనిఖీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 06-- పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపడాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు . శనివారం ప్రతి ఇంటికి వెళ్లే తాగునీరు పూర్తి సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్ ఈఈ రమణ మూర్తి కి ఆదేశించారు. పట్టణంలో విస్తృతంగా పర్యటించిన ఆయన అధికారులకు , సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంటువ్యాధుల సీజన్ కావడంతో ప్రజ లకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు , ముఖ్యంగా తాగునీరు, తినుబండారాలు, పరిసరాల విషయంలో పౌరబాధ్యతను గుర్తు చేయాలని, అదే సమయంలో శానిటేషన్ యంత్రాంగం వారి విధులను మరింత చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు. వార్డుల వారీగా శానిటేషన్ పనులను ఆయన పరిశీలించారు. కమిషనర్ వెంట ప్రజారోగ్యం, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళికా విభాగాలతో పాటు ఆయా సచివాలయాల సిబ్బంది ఉన్నారు

## ఓటమి ఎరుగని నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు



కర్నూలు జులై 06 విభారె న్యూస్ : సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో ఉన్నత పదవులు చేపట్టిన ఓటమి ఎరుగని నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు ఆయన సేవలను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రం చాం ద్వా జిల్లాలో జన్మించారని ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని మరియు ఉప ప్రధానిగా వ్యవహరించారని, కాంగ్రెస్ పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని, బాబు జగ్జీవన్ రామ్ గారు విద్యార్థి దశ నుండి గాంధీజీ అహింసా వాదానికి ఆకర్షితులై 1930 లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారని జగ్జీవన్ రామ్ గారు అనతి కాలంలోనే తన పరిపాలనా దక్షత ప్రజల పట్ల ఎనలేని ప్రేమ నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందారని చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారని బాబురావు అభిప్రాయపడ్డారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జగ్జీవన్ రామ్ 37 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నందలి జగ్జీవన్ రామ్ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఐదు రోడ్ల కూడలి నందలి జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ, డిసిసి గౌరవ అధ్యక్షులు ఉండవెల్లి వెంకటన్న, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం మాదిగ, డిసిసి ఉపాధ్యక్షులు రియాజుద్దీన్, డిసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఈ లాజరస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత, సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజ హుస్సేన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎన్ సి బజారన్న, రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి సి వెంకట్ రాముడు, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాద్రి పాషా, కాంగ్రెస్ నాయకులు కే శివానంద్, పశుపల ప్రతాపరెడ్డి, సౌల్ రాజ్, ప్రతాప్, వశీ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి.

**నూతన ప్రభుత్వం కాంట్రాక్ట్- ఔట్సోర్సింగ్, వర్కర్లను తొలగించొద్దు**
**కాంట్రాక్ట్- అవుట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**
**సిఐటియు కామనూరు శ్రీనివాస్ రెడ్డి**

బద్వేలు , బద్వేల్ పట్టణం నందు సిఐటియు విస్తృతస్థాయి సమావేశం పి.సి కొండయ్య అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాలు రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో స్కీమ్ కార్మికుల తొలగింపులు అపాలని సిఐటియు జిల్లా కమిటీ కోరింది. గతంలో పరిష్కారం కాని సమస్యలను కొత్త ప్రభుత్వం పరిష్కరిస్తుందని అంగన్వాడీలు, ఆశా, మధ్యాహ్న భోజనం తదితర స్కీమ్ కార్మికులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంలోకి వచ్చిన పార్టీ కింది స్థాయి నాయకులు స్థానికంగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను పని మానేయాలని బెదిరిస్తున్నారని, తద్వారా వారి మనుషులను పెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో ఒక అంగన్వాడీ వర్కర్ ఈ ఒత్తిడి తట్టుకోలేక ఆస్పత్రిలో చేరాల్ని వచ్చిందని వివరించారు. ఇదే జిల్లాలో మరో రెండు చోట్ల హెల్పర్లను బయటకు పంపి తమ వారిని పనిలో పెట్టుకోవాలని ఆదేశాలు ఇస్తున్నారనితెలిపారు. అనంతపురం జిల్లా వజ్రకరూరులో కూడా మధ్యాహ్న భోజన కార్మికురాలిపై స్థానిక అధికార పార్టీ నాయకులు దాడి చేశారని వివరించారు. ఆ ఒత్తిడి తట్టుకోలేక పురుగుమందు తాగి ఆమె చావుబతుకుల్లో ఉందని తెలిపారు. ఇతర కార్మికులపై కూడా ఒత్తిడి వస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీలు మారినప్పుడల్లా కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చినవారు స్కీం వర్కర్లపై దాడి చేయడం ఒక రివాజుగా మారిందని విమర్శించారు. వర్కర్ల పని పరిస్థితులకు సంబంధించి కొన్ని విధి విధానాలున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ వారిపైముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని, అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాజగోపాల్, సుబ్బరాయుడు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మున్సిపల్ యూనియన్ నాయకులు హరి, ఆటో యూనియన్ నాయకులు ఓబులేసు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఓబయ్య, కార్పెంటర్స్ యూనియన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుదాం



విభారెన్యూస్ నంద్యాలమా ప్రతినిధి జూలై 06- ప్రతిఒక్కరూ మొక్కలు పెంచడం బాధ్య తగా చేపట్టి పర్యావరణాన్ని కాపాడాలనిరాష్ట్రమంత్రి వర్యులుఎన్ ఎమ్ డి ఫరూక్ కోరారు. నంద్యాల తోయిబా ఈద్గా వారి ఆధ్వర్యంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్ పాల్గొన్నారు. శనివారం ఎస్ ఆర్ బీసి రోడ్డు నయా ఈద్గా లో ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. టిడిపి నాయకులు దారెడ్డి శివ నాగిరెడ్డి. పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వజ్రోత్సవ వేడుకల పోస్టర్ విడుదల



కర్నూలు జులై 06:విభారెన్యూస్ ఈనెల8వ తేదీ మంగళగిరిలోని సి.కే కన్వెన్షన్ హాల్ నందు సాయంత్రం నాలుగు గంటలకు దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతినిపురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు గారు తెలియజేశారు. శనివారంసాయంకాలంజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నాయకులతో కలిసి పోస్టల్ విడుదల చేసి బాబురావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణ, కర్ణాటక మరియు జాతీయస్థాయి సీనియర్ నాయకులు హాజరవుతున్నారని ఆయన పుట్టినరోజుని పురస్కరించుకుని కర్నూలు జిల్లా నందలి అన్ని నియోజకవర్గముల నుండి కాంగ్రెస్ శ్రేణులు మంగళగిరికి తరలిరావాలనిఅలాగేరాజశేఖర్‌రెడ్డిగారి జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తం గా నిర్వహిస్తామని బాబురావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంత రత్నం మాదిగ, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, జిల్లా సేవాదళ్ చైర్మన్ ఏ వెంకట సుజాత, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాద్రి పాషా, సిటీ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ సి రాము మొదలగువారు పాల్గొన్నారు.

## జగన్ చంద్రబాబును విమర్శించడం హాస్యాస్పదం

నెల్లూరు,మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించేందుకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్... పిన్నెల్లికి మరిన్ని కేసుల్లో శిక్ష పడేలా సాక్ష్యం చెప్పి వెళ్లారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఈవీయం పగులకొట్టాడని జగన్ చెప్పిన సాక్షాన్ని పరిగణలోకి తీసుకొని పిన్నెల్లిని శిక్షించాలని ఆనం కోరారు. నెల్లూరు సంతపేటలో ఆనం, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు మంత్రులు జిల్లా అభివృద్ధిపై చర్చించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ నెల్లూరు జిల్లాకు వచ్చి చంద్రబాబుని విమర్శించడం హాస్యాస్పదమని ఈ సందర్భంగా ఆనం విమర్శించారు. భవిష్యత్ లో వైఎస్సార్సీపీ మనుగడ సాధించలేదని జగన్మోహన్ రెడ్డి చెప్పి వెళ్లారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో భయపడిన వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు స్వేచ్ఛ వచ్చిందని మంత్రి నారాయణ వెల్లడించారు. నెల్లూరు, కడప జిల్లాల్లోని లే అవుట్లలో అక్రమాలు జరిగాయాన్ని చంద్రబాబు సూచించడంతో విచారణకు ఆదేశించామని చెప్పారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190